Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం, డిసెంబర్ 10, 2024 | సంపుటి - 20 | సంచిక 71 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

## పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

### మణిపూర్ హింసపై చర్చకు రాహుల్ పట్టు


2లో

న్యూఢిల్లీ : పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది.

## ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా

తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ

విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ


2లో

## అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

### అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!

బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

పోలీసులను నిలదీసిన కేటీఆర్

కేటీఆర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. మిగతా 2లో

## ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా

# తెలంగాణ తల్లి

### సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి

అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన

రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి

ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది

తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు

తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..మరెందరో ఆత్మబలిదానాలు

అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి


### తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు



డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009 లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు.

హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 2లో

## కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు




రాయితీలు ఎందుకు ఇవ్వాలని దెప్పి పొడుపు

దాని బదులు అమెరికాలె చేరాలని సూచన

వాషింగ్టన్ : అధికారం చేపట్టడానికి మరి కొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన మిగతా 2లో

## మరింత ఆలస్యం కానున్న టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు

### అభ్యర్థులకు తప్పని సుదీర్ఘ నిరీక్షణ



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల ఫలితాలు, పోస్టుల భర్తీ ప్రక్రియను అవరోహణ క్రమం నిర్వహించాలని టీజీపీఎస్సీ బోర్డు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తొలుత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ జరిపారు. ఆ తర్వాత గ్రూప్-3 పరీక్షలు నవంబరు 17, 18 తేదీల్లో జరిగాయి. గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షల మాదిరిగాకాకుండా ఫలితాలను మాత్రం రివర్స్ విధానంలో విడుదల చేసేందుకు కమిషన్ సిద్ధం అవుతుంది. అంటే తొలుత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, అందులోని పోస్టులన్నీ భర్తీ చేశాక.. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి.. 2లో

## కోఠి డీఎంఈ కార్యాలయం ముందు

# ఆశా వర్కర్ల ఆందోళన

18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్

కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు

ఆశా వర్కర్లపై చేయి చేసుకున్న పోలీసులు

ఇద్దరు ఆశా వర్కర్ల పరిస్థితి విషమం

ఆశా వర్కర్లపై దాడిని ఖండించిన హరీశ్‌రావు

మాతృమూర్తులపై మగ పోలీసులతో దౌర్జన్యామా..?

సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్



సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

హైదరాబాద్ : కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లి పోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. ద్దరు ఆశా వర్కర్లు సొమ్మసిల్లి పడిపోయారు. ఆ ఇద్దరిని పోలీసులు పట్టించుకోలేదు. చివరకు మిగతా ఆశా కార్యకర్తలు వారిద్దరిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సంతోష అనే ఆశా వర్కర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వారికి వైద్యం అందిస్తున్నామని ఉస్మానియా డాక్టర్లు పేర్కొన్నారు. ఉస్మానియాలో మిగతా 2లో

## పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

మధ్యాహ్నం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరికొద్ది రోజుల్లో.. ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ (అమాండమెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించక పోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.

## అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

ఆదానీ దొంగ అని, అవినీతి చేసిందని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ఆందోళన

చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు పరామర్శించారు. ఆశా వర్కర్ల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను బీఆర్ఎస్ నేతలు ఆదేశించారు. ఇక ఆశా వర్కర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసుల తీరును బీఆర్ఎస్ నేతలు ఖండించారు. ఏసీపీ, సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నమని గొప్పలు చెబుతూ, మరో వైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశా తల్లులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు చేయాలంటూ ఆశా అక్కా చెల్లెళ్లు రోడ్డెక్కితే పోలీసులతో ఇష్టారీతిన కొట్టించడం దుర్మార్గం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా? సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా? తెలంగాణ ఏర్పాటుకు మందు ఆశాల గౌరవ వేతనం రూ. 1500 మాత్రమే ఉంటే, కేసీఆర్ రూ. 10 వేలకు పెంచి వారి సేవలను గుర్తించారు, వారిని గౌరవించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రశ్నిస్తే పోలీసులతో పళ్లూడగొట్టించే దుర్మార్గ వైఖరిని అవలంబిస్తూ, ఆశాల ఆశలపై నీళ్లు చల్లుతుండటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గ్రామ ప్రజలందరికీ మాతృమూర్తులుగా వ్యవహరిస్తున్న ఆశా వర్కర్లపై మగ పోలీసులతో దౌర్జన్యామా..? అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లులపై ఏమిటీ దుర్మార్గం..? అని రేవంత్‌పై కేటీఆర్ మండిపడ్డారు. ఆశా వర్కర్లు మీకు తల్లుల్లా కనిపించడం లేదా..? ఏం పాపం చేశారని నడిరోడ్డుపై లాగిపారేస్తున్నారు..? దళిత, బహుజన ఆడబిడ్డలపై ఇంతటి అరాచకమా..? హోంమంత్రిగా ఉన్న మీకు ఆడవాళ్లంటే అంత చులకనా..? ఇందిరమ్మ రాజ్యమంటే అణచివేతలు, అక్రమ అరెస్టులేనా..? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు కానీ.. ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని అమలుచేస్తున్నారంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మీ సర్కారు దాష్టీకానికి ఆశా నాయకురాలు సంతోషిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఆమెకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేకపోతే ఆశా వర్కర్ల ఆగ్రహజ్వాలను తట్టుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## సమావేశాలు సజావుగా జరగకుండా పాలకపక్షం కుట్ర

**కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణకు అనుకూలంగా ప్రకటన**

**మేం ఏ దుస్తులు వేసుకోవాలో స్పీకర్ చెబుతారా?**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్ : తాము అదానీ-రేవంత్ రెడ్డి ఉన్న టీ-షర్ట్ వేసుకెళితే తప్పేమిటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగకుండా పాలకపక్షం కుట్ర పన్నిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలను సభకు రాకుండా చేయాలని కుట్ర చేసిందన్నారు. అందుకే తమను అసెంబ్లీ బయటే అడ్డగించారన్నారు. ఇదివరకు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. మేం ఏ దుస్తులు వేసుకోవాలో స్పీకర్ చెబుతారా? అని నిలదీశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిత్యం అదానీ మీదే మాట్లాడుతున్నారని... ఇక్కడేమో రేవంత్-అదానీ గురించి మాట్లాడవద్దని అంటారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ కూడా అదానీ-మోదీ ఉన్న టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్లారని గుర్తు చేశారు. మరి తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. తాము రాహుల్ గాంధీనే అనుసరించామని తెలిపారు. అసెంబ్లీని రేవంత్ రెడ్డి నడుపుతున్నారా? స్పీకర్, చైర్మన్ నడుపుతున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష వల్లనే డిసెంబర్ 9న తెలంగాణకు అనుకూలంగా ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఈ విషయం కోదండరాంకు కూడా తెలుసని వెల్లడించారు. తెలంగాణను అదానీకి దోచిపెట్టే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ, లగచర్లలో పరిశ్రమలు అదానీ కోసమే అన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి

తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

హైదరాబాద్ : తెలంగాణ తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన అస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷-లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నె÷-లకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తమ ప్రభుత్వం రూపొందించిన విగ్రహంలో రాష్ట్ర ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనరూపం, ఆశీర్వాదం కలగలిసిన నిండైన రూపముందని చెప్పారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.'తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడైనా అధికారికంగా ఆవిష్కరించారా? కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని.. అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు. అప్పుడు భాజపా మాట్లాడలేదు. పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెట్టిన విగ్రహాన్ని చూస్తుంటే మా అక్కాచెల్లెళ్లను చూసినట్లే ఉంది. తెలంగాణ మహిళలు మట్టి బిడ్డలు.. ఆ శ్రామిక తత్వానికి ప్రతిరూపంగా రూపొందించాం' అని సీతక్క అన్నారు.

## కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలైతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి. ఈసందర్భంగా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారుల గురించి ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టుకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక పరిస్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిస్తానని వ్యాఖ్యానించారు. డ్రీమర్ ఇమిగ్రెంట్స్' విషయంలో ఓ ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకొనే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. ఇక, తాను అధికారంలోకి వచ్చిన తొలి రోజే క్యాపిటల్ భవనంపై దాడి కేసును ఎదుర్కొంటున్న 900 మందికి క్షమాభిక్ష పెడతానని ట్రంప్ సూచన ప్రాయంగా వెల్లడించారు. అంతకుముందు 2020లో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత.. 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందని సమాధానమిచ్చారు.

## విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

**పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్**

హైదరాబాద్ : తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%ా% టీజీ బాగుందని వెల్లడించారు.

## మరింత ఆలస్యం కానున్న టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు

ఆ పోస్టులు కూడా పూర్తిగా భర్తీ చేపట్టాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది. బ్యాక్‌లాక్‌లకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్లు టీజీపీఎస్సీ చెబుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రీలింక్విష్‌మెంట్ విధానం అమల్లో లేనందున, మెరిట్ ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగానే ఉన్నత కేటగిరీ పోస్టుల తరువాత కింది కేటగిరీ పోస్టుల భర్తీ చేపట్టాలని. తద్వారా బ్యాక్‌లాగ్‌ను నివారించవచ్చని కమిషన్ భావిస్తోంది.ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరిలోగా వీటి ఫలితాలు ప్రకటించాలని, అనంతరం ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేసి, తుది ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మార్చి నాటికి గ్రూప్ 1 నియామక ప్రక్రియ ముగించి, వెనువెంటనే గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు రానున్నాయి. గ్రూప్ 3లో 1388 పోస్టుల భర్తీ కోసం మూల్యాంకన ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. మొత్తంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి గ్రూప్స్ 1, 2, 3 పోస్టుల నియామకాలన్నీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరేం కాదు

**9, 10 తరగతుల సిలబస్ లో స్వల్ప మార్పు**

**నిబంధనను 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

హైదరాబాద్ : 10 తరగతి మినహా మిగతా బోర్డులకు సంబంధించిన పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. ఈ నిబంధనను కేవలం 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలని, 9, 10 తరగతులకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.. తెలంగాణ రాష్ట్రంలో సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ కీలక అప్‌డేట్ జారీ చేసింది. ప్రస్తుత (2024-25), వచ్చే విద్యా సంవత్సరం (2025-26) తొమ్మిదవ, పదో తరగతి చదివే విద్యార్థులు తెలుగును ఒక సబ్జెక్టుగా చదవడంపై మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి వరకు పాఠశాల విద్యార్థులు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చట్టం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు చదవడం లేదు. కేవలం ఐదు సబ్జెక్టులే చదువుతున్నారు. భాషా సబ్జెక్టుల్లో ఆంగ్లం, హిందీ మాత్రమే వీరంతా అభ్యసిస్తున్నారు. ఇతర బోర్డుల్లో తెలుగు మాతృభాష కానివారు కూడా అధిక సంఖ్యలో ఉండటమే ఇందుకు కారణం. దీంతో ఆ సబ్జెక్టులో తప్పనిసరిగా పాస్ కావాలంటే ఇబ్బందులు వస్తాయని భావించిన విద్యాశాఖ 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు అమలును మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 1వ తేదీన క్లాట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు డిసెంబర్ 9న అందుబాటులో రానున్నాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రాలలో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నాయి. కాగా ఆలిండియా స్థాయిలో ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు అవకాశం ఉంటుంది.

## టంగ్‌స్టన్ మైనింగ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

మధురై : తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో టంగ్‌స్టన్ మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. వాటర్ రిసోర్స్ మినిస్టర్ దురై మురుగన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ప్రవేశపెట్టారు. కేంద్ర సర్కారును ఈ తీర్మానం తీవ్రంగా విమర్శించింది. తమిళనాడు అభ్యంతరాలను లెక్కచేయకుండా కేంద్రం మధురైలో టంగ్‌స్టన్ మైనింగ్‌కు అనుమతులు ఇచ్చిందని మండిపడింది.అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం లభించడానికి ముందు దీనిపై తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. చివరకు ఆ తీర్మానానికి సభ ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వం మధురై నగరంలోని టంగ్‌స్టన్ గనులను తవ్వడానికి వేదాంత గ్రూప్‌కు అనుమతి ఇచ్చింది. దీనిపై అక్కడి అరిట్టపట్టి వాసులు ఆందోళనకు దిగారు. మైనింగ్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. దాంతో రాష్ట్ర సర్కారు మైనింగ్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి

# చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్

- జాతీయ రహదారుల ఆర్బిట్రేషన్ చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలి
- ధరణి పెండింగ్ దరఖాస్తులు, జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపులు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధరణి పెండింగ్ దరఖాస్తులు, జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపుల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డివిజన్ వారిగా పెండింగ్ ధరణి దరఖాస్తులపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ధరణి వెబ్ సైట్‌లో నూతనంగా పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సెషన్ మొదలగు మాడ్యుల్స్ ను ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నుంచి అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులకు బదలాయించడం జరిగిందని, వీటిని వేగవంతంగా క్లియర్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టా లని కలెక్టర్ సూచించారు.మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ఆర్బిట్రేషన్ సంబంధిత రైతులకు వేగవంతంగా చెల్లింపులు చేయాలని, జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు నేషనల్ హైవే అథారిటీకి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు , అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన కార్పొరేటర్ కొమ్ము వేణు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** సోమవారం రోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 45వ డివిజన్ లో కార్పొరేటర్ కొమ్ము వేణు ఆధ్వర్యంలో హలో డివిజన్ లో ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి బిపి ఈసీజీ షుగర్ వంటి వ్యాధులను నిర్ధారించడం వంటి వైద్య సేవలు మెడికవర్ వారి సౌజన్యంతో వారు ఉచిత వైద్య సేవలు అందించి అలాగే మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ డివిజన్ ప్రజల శ్రేయస్సు కోసం మెడికవర్ వారి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం తోపాటు మందులు పంపిణీ చేయడం జరిగింది డాక్టర్ల సూచన మేరకు వైద్యులు డివిజన్ ప్రజలకు పలు సూచనలు చేయడం ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్ము వేణు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బు భాయ్ డివిజన్ నాయకులు యువకులు మహిళలు సీనియర్ సిటిజన్స్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా డివిజన్ ప్రజల పక్షాన మెడికవర్ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.





# కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** గోదావరిఖని భరత్ నగర్ చెందిన కిడ్నీ బాధితుడు మామిడి మల్లేష్ కు గోదావరి ఖని శాంతినగర్ ప్రాంతానికి చెందిన గూడెల్లి సతీష్-అలేఖ్య దంపతుల కుమారుడు గూడెల్లి వరుణ్ సాయి జన్మదిన సందర్భంగా, వరుణ్ సాయి చెల్లి గుడెల్లి లిఖిత. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ,25 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. అనంతరం వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్.డా, సురభి శ్రీధర్ మాట్లాడారు.గూడెల్లి వరుణ్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కిడ్నీ బాధితులు మల్లేష్ కు సహాయం చేయడం అభినందనీయమన్నారు. సతీష్-అలేఖ్య కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. నిస్సహాయులకు, నిర్భాగ్యులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు చందనాల రాజేష్, జక్కం శ్రీకాంత్, గౌదెల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ అబద్ధాలు 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన

## బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలు అబద్ధాలు అని, 66 మొసాలతో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తి చేసుకుందని గోదావరిఖని, మార్కండేయ కాలనీలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో సునీల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తోంది అన్నారు. ఇది వారి అసమర్థతను కప్పిపుచ్చుకునే పథకమే తప్ప, ప్రజల సంక్షేమానికి సహాయకరంగా ఉండదు అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, వృథా ఖర్చులు, ప్రజా సమస్యల పట్ల వారి నిర్లక్ష్యం అందరికీ తెలిసిందేన్నారు. సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను, వాటి అమలు సంబంధిత అంశాలను ఒకటొక్కటిగా విశ్లేషించారు. కాంగ్రెస్ హామీలు ఖాళీ మాటలు మాత్రమేనని, వాటిని ప్రజల ముందు బహిర్గతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉంది అన్నారు. వారి అభివృద్ధి హామీలు అమలు కాని మాటలుగా మిగిలిపోయాయాన్నారు. సమావేశంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ స్థాయిలో ప్రచార కార్యక్రమాలను మరింత బలంగా నిర్వహించే ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. ప్రచారంలో గ్యారెంటీల ఆర్థిక భారాన్ని, అవి అమలు చేయలేని పరిస్థితులను వివరించేందుకు ప్రత్యేక ప్రచార కరపత్రాలను ప్రజల మధ్య పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు మేర్గు హన్మంతు గౌడ్,ఆరుముల్ల పోచం,క్యాతం వెంకట రమణ మండల అధ్యక్షులు కోడూరి రమేష్,మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమన్న,గోపగాని నవీన్ గౌడ్,బానాల స్వామి,కొమ్ము గట్టన్న, సోమారపు లావణ్య, మహవాది రామన్న,దాసరి శ్రీనివాస్,కాసిపెట శివాజీ,పెద్దపల్లి రవిందర్, ఈదునూరి చిరంజీవి,నర్సింగ్, రాజెందర్,కుమార్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్9(ది క్రైమ్ న్యూస్):** మానకొండూరు మండలం పచ్చునూర్ గ్రామంలో నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజాల స్వప్నం సాకారం చేసిన సోనియా గాంధీ జన్మదిన్నాని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని మల్లయ్య నాయకులు సీత కనకయ్య ముత్తునూరి వీరయ్య సీతా నాగరాజు కాల్వ తిరుపతి నేలవేణి కుమార్ ఎలుక పెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ దేవత సోనియమ్మ

## పాపిరెడ్డినగర్ బస్తి మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి డిసెంబర్ 09 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన దేవత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బస్తీలోని కార్యాలయంలో స్థానిక నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు, బస్తి వాసుల సమక్షంలో చంద్రారెడ్డి కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు, అర్హులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయనీ రానున్న అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ గా తయారు కాగలదని చంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంతు రెడ్డి, పి.ధర్మారావు, కే.వీ రాజు, ఎమ్. అనంత రాములు, వనం ఆంజనేయులు, ఎస్ యాదగిరి, గుజ్జల.శ్రీనివాస్ రెడ్డి, జి. వసంత రెడ్డి, మొగుళ్ల కనకారెడ్డి, సంపత్ రెడ్డి, పి.శంకర్ రెడ్డి , ఐలయ్య, ఎల్, సత్యనారాయణ, జగన్, దాకూరి తిరుపతిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్, రాములు, లక్ష్మమ్మ, ప్రభావతి, మనమ్మ.ల్, సులోచన, లావణ్య. తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయుహెచ్‌లో నూతన జేఏసీ కమిటీ ఏర్పాటు

- రాష్ట్ర జేఏసీ కమిటీ నూతన చైర్మన్‌గా మంద రంజిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక
- జేఏసీ రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షుడిగా కొత్తూరు పవన్ కుమార్



**కూకట్ పల్లి డిసెంబర్ 09 (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో సోమవారం జరిగిన జేఏసీ కార్యక్రమంలో నూతన జేఎన్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశానికి మంద రంజిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ మేరకు నూతన జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుగా కొత్తూరు పవన్ కుమార్ ఎన్నికయ్యారు. అలాగే జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా మంద రంజిత్ కుమార్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో జేఎన్టీయుహెచ్, దాని అనుబంధ కాలేజీల్లో జేఏసీ కమిటీలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర జేఏసీ కమిటీ దృష్టి సాధించింది. దానితో పాటుగా విద్యార్థుల సమస్యలను ప్రాతినిధ్యం చేసే "స్టూడెంట్స్ మేనిఫెస్టో" కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు రాష్ట్ర జేఏసీ కమిటీ ఈ సందర్భంగా తెలిపింది. కొనసాగింపుగా విద్యార్థుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని జేఎన్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సభ్యులు సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# జేయన్టీయుహెచ్ జేఏసీ కమిటీకి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రంజిత్ కుమారుకు సంబందం లేదు: బోట్ల బిక్షపతి



**కూకట్ పల్లి డిసెంబర్ 09 (ది క్రైమ్ న్యూస్):** జేయన్టీయుహెచ్ జేఏసీ కమిటీ చైర్మన్ బొట్ల బిక్షపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు బల్గర్ సందీప్, దాస్యం విక్రాంత్ ఆధ్వర్యంలో నూతన యూనివర్సిటీ కమిటీతో సోమవారం యూనివర్సిటీ ప్రాంగణం లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమై జేయన్టీయుహెచ్ జేఏసీ సంఘం కి సంబంధించిన బాధ్యతలు, భవిష్యత్తు పై దిశానిర్దేశం చేశారు. త్వరలో నూతన రాష్ట్ర కమిటీ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బొట్ల బిక్షపతి సమావేశంలో మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు మంద రంజిత్ కుమార్ కు జేయన్టీయుహెచ్ జేఏసీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇక నుండి జేయన్టీయుహెచ్ జేఏసీ కమిటీ రిజిస్ట్రేషన్ (32/2023) పేరును, హెూదాను వాడితే చట్ట రీత్యా చర్యలుంటాయని జేయన్టీయుహెచ్ జేఏసీకి సంబంధించినది ఏది ఎవరు కూడా మాజీ అధ్యక్షుడు మంద రంజిత్ కుమార్ నుండి స్వీకరించవద్దని సభాముఖంగా తెలిపారు. జేయన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర కమిటీ రద్దైన దృష్ట్యా ఎవరైన వాడినట్లు తమ దృష్టికి వస్తే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# సంపాదకీయం

## ఎంత మందని కనాలో కూడా మీరే నిర్ణయిస్తారా?

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణ త్వం? నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహాసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యథేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ఫ్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్ధించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షించాలి.

# విశాఖ స్టీల్ ప్లాంట్ పైనే ఎందుకీ కుట్రలు?



వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి వేల కోట్ల డివిడెండ్లు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు నష్టాల నెపం మోపుతున్నాయి. దీన్ని నిజమే అనుకునే వారూ లేకపోలేదు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంపై చేస్తోన్న కుట్రలు తెలియనవి కాదు. నాలుగేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వైజాగ్ స్టీల్ ఎ÷–లాంట్ తీవ్ర నష్టాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, దీన్ని భరించలేమని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించారు. తమపై నష్టాల పేరిట వేసిన అపవాదును తొలగించు కునేందుకు, ప్లాంట్‌ను రక్షించు కునేందుకు నాటి నుంచీ ఉక్కు కార్మికులు అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. తొలి నుంచీ విశాఖ ఉక్కుపై మోడీ ప్రభుత్వం పాత వాదనలను ముందుకు తెస్తోంది, ఈ క్రమంలోనే రాష్ట్రానికి చెందిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గతంలో మాట్లాడుతూ మిగతా సంస్థల కంటే ఇక్కడ అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారని, నష్టాలను భరించడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో భాగస్వామ్య పక్షాలు టిడిపిగానీ, జనసేనగానీ నోరు విప్పలేదు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎ÷–లాంట్ పరిరక్షణకు తీసుకున్న చర్యలు శూన్యమేనని చెప్పాలి. పాలనా పగ్గాలు చేపట్టి ఆరు నెలలైనా 'ప్రైవేటీకరణ జరగదు' అనే మాటనే వ్లలె వేస్తున్నారు తప్ప, కేంద్రం నుంచి ఆ మాటను చెప్పించడం లేదు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ కూడా ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు చేసిన ప్రయత్నాలేవీ లేవు. సలు విశాఖ ఎ÷–లాంట్లో నష్టాలు నిజమేనా? విశాఖ ఉక్కుపై ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి ఎంత? ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఎంత వెళ్లింది? పొందిన ఆదాయం ఎంత? లాభాలొచ్చినప్పుడు డివిడెండ్లు తీసుకుని, నష్టాలొచ్చినప్పుడు పెట్టుబడి ఎందుకు పెట్టడం లేదు? సహాయం ఎందుకు అందించడం లేదు? అన్న చర్చ కార్మికుల్లోనే కాదు సాధారణ ప్రజల్లోనూ జరుగుతోంది. ఉక్కు పరిశ్రమ ప్రారంభ సమయం 1980వ దశకంలో కేవలం రూ.4,890 కోట్లును మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిగా సమకూర్చింది. 2024 వరకూ కేంద్రానికి డివిడెండ్లు, పన్నుల రూపంలో వైజాగ్ ఉక్కు నుంచి రూ.40 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.12 వేల కోట్లు వెళ్లాయి. తాజాగా జీతాలకు రూ.100 కోట్లు, ఎ÷–లాంట్‌లో విద్యుత్ ఛార్జీల ఖర్చు కింద రూ.80 కోట్లను సైతం కేంద్రం ఇవ్వడం లేదు. లాభాలొచ్చినప్పుడు ఆదాయాన్ని ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం నష్టాల ప్రచారంతో రూ.లక్షల కోట్ల విలువైన ఉక్కు పరిశ్రమను అదానీ, అంబానీ, మిట్టల్ లేదా టాటా ఇలా ఎవరికో కట్టబెట్టేయాలన్న ఆలోచనతో ఉంది.బిజెపి చేస్తున్న ఈ కుట్రలను కార్మికవర్గం ప్రతిఘటిస్తోంది. ఇక, అప్పు, ఆస్తుల లెక్కలు తీస్తే.. వైజాగ్ స్టీల్ఎ÷–లాంట్ రూ.20 వేల కోట్లు అప్పు పడిన మాట వాస్తవమే. ప్రారంభం నుంచి ఇప్పటివరకూ సొంత గనులను కేంద్రం ఇవ్వక పోవడంతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ గనుల సంస్థల వద్ద ముడిసరుకు కొనాల్సి వస్తోంది. గనులు కేటాయించి పూర్తి సామర్థ్యంతో పరిశ్రమను నడిపితే అత్యంత సునాయాసంగా ఉత్పత్తి చేసి కార్మికులు ఎ÷–లాంట్‌ను లాభాల బాట పట్టిస్తారు. 2015 నాటికి 120 శాతం రికార్డు ఉత్పత్తి సాధించి రూ.12,963 కోట్లు లాభాన్ని కార్మికులు తెచ్చి చూపించారు. లక్షల కోట్ల రూపాయలను దేశంలోని కార్పొరేట్లకు రుణ మాఫీ చేసిన మోడీ సర్కారు ప్రభుత్వ ఉక్కు పరిశ్రమకు రుణ మాఫీ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైపెచ్చు రూ.4 లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కును కేవలం రూ.30 వేల కోట్లకే కట్టబెట్టే కుట్రలకు పాల్పడడం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం తలపెట్టడమే. చివరగా, విశాఖ సంగతి కాసేపు పక్కన పెడదాం, అసలు దేశంలో అప్పుల్లేని పరిశ్రమ ఉందా? ఎన్నో పరిశ్రమలు అప్పుల్లో ఉన్నాయి. కానీ విశాఖ ఉక్కుపైనే కుట్రలు కొనసాగుతున్నాయి. విశాఖ ఎ÷–లాంట్ రూ.20 వేల కోట్లయితే,. జిందాల్ అప్పు రూ.45 వేల కోట్లు, టాటా అప్పు రూ.83 వేల కోట్లుసెయిల్ అప్పు రూ.41 వేల కోట్లు. ఇప్పుడు చెప్పండి విశాఖ స్టీల్ పైనే ఎందుకీ కుట్ర.

# కుప్ప కూలిన నిరంకుశత్వం

మొన్న అఫ్ఘానిస్థాన్, నిన్న శ్రీలంక, బంగ్లాదేశ్ ..ఇప్పుడు సిరియా. ప్రజాపోరాటాలకు భయపి పాలకులు పలాయనం చిత్తగించారు. దేశం విడిచి పరారయ్యారు. తాజాగా సిరియాలో దశాబ్దాల అసద్ పాలన అంతమైంది. డమాస్కస్ రెబెల్స్ హస్తగతమైంది. అధ్యక్షుడు బషర్ అల్–అసద్ కుటుంబంతో సహా రష్యా పారిపోయాడు. గత నెల 27 నుంచి క్రమంగా సిరియాలోని నగరాలు, గ్రామాలను ఆధీనంలోకి తెచ్చుకుంటున్న హయాత్ తహ్రీర్ అల్ షమ్ (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని రెబెల్స్.. శనివారం కీలకమైన అలెప్పో, హమా, హోమ్స్, అల్–కమల్, డెయిర్ ఎజోర్ నగరాలతోపాటు.. ఉత్తర సిరియాను ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం రాజధాని నగరాన్ని ముట్టడించిన పూర్తిస్థాయిలో ఆధీనంలోకి తెచ్చుకుంది. దీంతో ప్రజలు వీధుల్లోకి వచ్చి సంబురాలు జరుపుకున్నారు. తరువాత రెబెల్స్ తమ విజయ ప్రకటన చేశారు. అసద్ పలాయనంతో.. తిరుగుబాటుదారులు సిరియా తమ వశమైందంటూ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. 'నిరంకుశ పాలకుడు అసద్ దేశాన్ని వీడాడు. సిరియాకు విముక్తి లభించింది. సిరియా ఇప్పుడే స్వేచ్ఛావాయువులను పీల్చనుంది. సిరియాలో కొత్త శకం ప్రారంభమైంది. విదేశాల్లో తలదాచుకుంటున్న సిరియన్లు 'స్వేచ్ఛాయుత సిరియా'కు తిరిగి రావాలని కోరుతున్నాం' అని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. రెబల్స్ ఒకటి రెండు రోజులలో కొత్త ప్రభుత్వాన్ని ప్రకటించే అవకాశాలున్నట్లు సిరియా వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అంతర్యుద్ధంతో సిరియా దెబ్బతిన్నదని, పునర్నిర్మాణానికి చాలా సమయం పడుతుందని వివరించాయి. పశ్చిమదేశాలు, అమెరికా సాయం లేనిదే అది సాధ్యం కాదని, ఒకవేళ కొత్త సర్కారు ఇస్లామిక్ అతివాద ధోరణులను ప్రదర్శిస్తే.. ఆ దేశాలు సహకరించే అవకాశాలు అంతంతమాత్రమేనని పేర్కొన్నాయి. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలు ఒకవేళ సాయం చేసినా.. పరిమితంగానే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశాయి. తిరుగుబాటు నాయకుడు అబూ మహమ్మద్ అల్–గోలానీని ప్రభుత్వాధినేతగా ప్రకటించే అవకాశాలున్నట్లు తెలిపాయి. మరోవైపు.. తాము ఇంతకాలం ప్రభుత్వం చెప్పినట్లు వార్తలు రాశామని, అది తమ తప్పు కాదని సిరియా పత్రికలు, వార్తాసంస్థలు రెబెల్స్‌కు సందేశాన్ని పంపాయి. తాము ప్రజల పక్షాన ఉంటూ.. నవ సిరియా నిర్మాణానికి సహకరిస్తామని, గత సర్కారు హయాంలో వార్తలు రాసిన జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు వద్దని విజ్ఞప్తి చేశాయి. అసద్ పాలన అత్యంత క్రూరంగా సాగిందని చెబుతారు. సొంత ప్రజలపైనే రసాయన, సిలిండర్ దాడులు చేయించిన అపఖ్యాతిని మూటగట్టుకున్నాడు. జైళ్లలో అమానుషంగా మరణ శిక్షలను విధించేవాడని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2016లోనే ఆరోపించింది. అమ్నెస్టీ తమకు 2011–15 మధ్యకాలానికి సంబంధించిన అరాచకాల వివరాలే అందాయని, ఆ తర్వాత డేటా దొరకలేదని పేర్కొంది. ఈ మధ్యకాలంలోనే అధికారికంగా లక్ష మందికి మరణ శిక్షలు విధించినట్లు పేర్కొంది. అనధికారికంగా ఈ సంఖ్య 3 లక్షల దాకా ఉంటుందని అంచనా. ఒక్క సాయ్‌డాన్‌యా జైలులోనే.. అధికారికంగా 30 వేల మంది ఖైదీలు మరణశిక్షకు గురయ్యారు. ఈ దారుణాలకు మారుపేరు సాయ్‌డాన్‌యా జైలు అని మాజీ ఖైదీలు చెబుతుంటారు. ఇదిలావుంటే, అసద్ దేశాన్ని వీడి పారిపోయాడన్న వార్తతో.. ఆదివారం మధ్యాహ్నం ప్రజలు డమాస్కస్ వీధుల్లోకి వచ్చి సంబరాలు జరుపుకొన్నారు. దేవుడి కరుణతో నిరంకుశ పాలన నుంచి తమకు విముక్తి లభించిందని పేర్కొన్నారు. అదే సమయంలో.. రాజధాని నగరంలో లూటీలు కూడా జరిగాయి. అధ్యక్ష భవనంలోకి చొరబడ్డ ప్రజలు..దొరికిన వస్తువును దొరికినట్లు దోచుకున్నారు. రక్షణ శాఖ ఆఫీసులో కూడా లూటీ జరిగినట్లు వార్తలొచ్చాయి. సిరియా సెంట్రల్ బ్యాంక్‌లో కరెన్సీ కట్టలున్న డబ్బాలను కూడా పౌరులు ఎత్తుకెళ్లడం కనిపించింది. తర్వాత తిరుగుబాటు దారులు డబ్బులకు కాపలాగా ఉన్నారు. మరోవైపు, సిరియా పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఇజ్రాయెల్–సిరియా సరిహద్దుల్లో తన సైన్యాన్ని మోహరించింది.



## ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

హైదరాబాద్ : కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్య కర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

### రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ


హైదరాబాద్ : బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

## ఆనంద నిలయం.. ఆదిశక్తి ఆలయం

భారతదేశంలో అష్టాదశ శక్తి పీఠాల అమ్మవార్లు ఒకే దగ్గర కొలువైన క్షేత్రం ఆనందాశ్రమం. సిద్దిపేట జిల్లా కొండపాక సమీపంలో ఉన్న ఈ ఆనంద నిలయంలో ఎందరో వృద్ధులు విశేష జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అలాంటి ప్రాంగణం ఇప్పుడు ఆధ్యాత్మిక క్షేత్రమై అలరారుతున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో భక్తుల కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న అమ్మవార్లు ఇక్కడ కొలువుదీరారు. హైదరాబాద్–కరీంనగర్ రాజీవ్ రహదారిలో కొండపాకలో ఉన్న ఈ సువిశాలమైన ప్రాంగణం ఇప్పుడు ఓ ఆధ్యాత్మిక కేంద్రం.శక్తిపీఠాలు పద్దెనిమిది. వీటిలో పదిహేడు మనదేశంలో ఉండగా శాంకరీదేవి శ్రీలంకలోని ట్రింకోమలిలో ఉంది. కామాక్షి (కంచి), శృంఖల (కోల్‌కతా), చాముండేశ్వరి (మైసూరు), జోగులాంబ (అలంపూర్), భ్రమరాంబ (శ్రీశైలం), మహాలక్ష్మి (కొల్హాపూర్), ఏకవీర (మాహుర్), మహాకాళి (ఉజ్జయిని), పురుహూతిక (పిఠాపురం), గిరిజ (జాజ్‌పూర్), మాణిక్యాంబ (ద్రాక్షారామం), కామరూపిక (కామాఖ్య), మాధవేశ్వరి (ప్రయాగ), వైష్ణవీదేవి (జమ్మూ), మంగళగౌరి (గయ), విశాలాక్షి (కాశి), సరస్వతీ దేవి (శ్రీనగర్) రూపాలను ఆనంద నిలయంలో దర్శించుకోవచ్చు. ఇదే ప్రాంగణంలో లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శివపార్వతులతో కూడిన 22 దేవాలయాలను నిర్మించడం విశేషం.

ఆధ్యాత్మిక శోభ సామాజిక సేవ...

కరీంనగర్‌కు వెళ్లే రాజీవ్ రహదారికి ఆనుకుని కొండపాక గ్రామ శివారులో ఆనంద నిలయం ఆవరణలో ఈ క్షేత్రం ఉంది. శక్తిపీఠాల ఆలయానికి కుడిపైపున శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొలువైంది. అమ్మవారి మందిరానికి ఎదురుగా అరుదైన గోవులతో ఓ గోశాలనూ నిర్వహిస్తున్నారు. ఇది పిరమిడ్ ఆకృతిలో ఉండటం విశేషం. మరోపక్క ఆనంద్ నిషాంత్ బాలసదన్ చారిటబుల్ ట్రస్టు, ఆనంద నిలయం వృద్ధాశ్రమం ఉండటంతో ఆ ప్రాంతం భక్తులు, సామాజిక సేవకుల సందర్శనలతో సందడిగా ఉంటుంది. గోశాల ప్రాంగణంలో శ్రీరాధాకృష్ణసమేత గోమాత మందిరం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. సమీపంలోనే సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల దవాఖాన నిర్మాణం జరుగుతున్నది.



ఆధ్యాత్మికం

# మానకొండూరులో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి, మిఠాయిలు, పండ్లను పంపిణీ చేసి, సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నందగిరి రవీంద్ర చారి మాట్లాడుతూ.....రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రె స్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా రంజక పాలనతో సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందిరమ్మ రాజ్య స్థాపనకు రాష్ట్రంలో

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు మానకొండూర్ ఎమ్మెల్యేగా కవ్వంపల్లిని గెలిపించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం భగవంతుడు ఆమెకు మరింత బలం చేకూర్చాలని ప్రార్థిస్తూ నాయకులు సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గసిగంటి సంపత్, సాయిరి దేవయ్య, బోళ్ళ మురళీధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, నాయకులు బుర్ర లక్ష్మయ్య గౌడ్, జిల్లెల చంద్రయ్య, మీస సత్యనారాయణ, బందెల మల్లారెడ్డి ,ఇర్ఫాన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోండ్ర సురేష్, ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, దాసరి శ్రీనివాస్ యాదవ్, తమ్మిశెట్టి రాజేష్, కనకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ మార్గంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్9(ది క్రైమ్ న్యూస్)** కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైనర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు దాదాపు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో అనేక పాఠశాలలు ఉన్నాయని , రహదారి మీదుగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు అతివేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడి రహదారిలో పాఠశాలలున్న ప్రాంతంలోని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.

# తెలంగాణ ప్రజల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ

**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలోని సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ....60 ఏళ్ల తెలంగాణ పోరాటంలో అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణను ఇచ్చి నాలుగు కోట్ల ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు అని కొనియాడుతూ సోనియా గాంధీకి మండల కాంగ్రెస్ పార్టీ తరపున హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొమ్మెర రవీందర్ రెడ్డి, చిట్కూరి అనంతరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, మల్లేశం, బొడ్డు సునీల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 60ఏండ్ల కలను సాకారం చేసిన సోనియా గాంధీ

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్ టౌన్, డిసెంబర్9(ది క్రైమ్ న్యూస్):** 60 ఏళ్ల కల నెరవేర్చిన అభివృద్ధి ప్రదాత సోనియా గాంధీ అని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ చౌక్ లో భారీ కేక్ ను కోసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం తెలంగాణ ప్రజలకు ఒక పండుగ అని అన్నారు. డిసెంబర్ 9, 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలైంది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఉక్కు సంకల్పంతో సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు.తెలంగాణ ప్రజలు కృతజ్ఞత భావంతో ఉంటారని గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల తీర్పుతో నిరూపించారని అన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలదని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు తెలంగాణ కల సహకారం చేసిన సోనియా గాంధీ జన్మదినాన్ని ఒక పండగలా జరుపుకుంటున్నామన్నారు.తెలంగాణ ప్రజల పాలిట ఆమె దేవత అని కొనియాడారు.ఆమె జన్మదినం సందర్భంగా నగరంలో చాలా ప్రాంతాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ

సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,ఆకారపు భాస్కర్ రెడ్డి,కార్పొరేటర్లు బుచ్చి రెడ్డి,గంట కల్యాణి,ఆర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య,నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెతుకు కాంతయ్య,షబానా మహమ్మద్,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి, ఊరడి లత,రజితా రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# పంచాయతి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి




**సుల్తానాబాద్, డిసెంబర్ 09( ది క్రైమ్ న్యూస్):** పంచాయతి కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్ రావుకు వినతిపత్రం అందచేశారు. పంచాయతి కార్యదర్శులు క్షేత్రస్థాయి విధి నిర్వాహణలో అనేకమైన సమస్యలను ఎదుర్కొంటు ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల్లో నిధుల సమస్యతో పాటు తీవ్రమైన పనిభారంతో ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పంచాయతీ కార్యదర్శులను ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో నుండి మినహాయించాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కంకణాల రాజేష్ కుమార్, రమేష్, రణధీర్ మంగారెడ్డి, రాధ, అనిత మౌనిక ఆసియా హేమలత ఉన్నారు.

# మండలస్థాయిలో విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభా పరీక్ష



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రతీ పాఠశాలలోని పదవతరగతి నుండి ఇద్దరు విద్యార్థులకు జీవశాస్త్ర ఫోరం మండల స్థాయిలో సోమవారం ప్రతిభా పరీక్ష నిర్వహించారు.కార్యక్రమానికి మండల విద్యాధికారి మధుసూదనా చారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ విభాగాల్లో త్రివేణి – పచ్చునూర్, అశ్విత – మానకొండూరు కేజీబివి, రాజు – మానకొండూరు బాలుర, హర్షవర్ధన్ – ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ విజేతలుగా, సనూఫా ఫాతిమా,ఆదిలక్ష్మి – మానకొండూర్ బాలికలు, తనుజా వర్ధన్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ విజేతలుగా నిలిచారు. మండల స్థాయి విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈనెల పద్దెనిమిదిన జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభా పరీక్షకు హాజరు అవుతారని నిర్వాహకులు సురేందర్, ఫోరం జిల్లా అధ్యక్షులు గంగారాం తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు గంగారం, సురేందర్, శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, జయేందర్, శ్రీనివాస్ వసుమతి అర్చన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు

## - ఇట్లు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో అనేక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారని, రైతులకు రెండు లక్షల లోపు ఉన్న రుణాలను సైతం మాఫీ చేసి సన్న వడ్లకు కూడా 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు.తెలంగాణ ఇచ్చినందుకు కృతజ్ఞతగా సోనియాగాంధీ జన్మదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహిస్తున్నారని, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఆఫీస్ ఇన్చార్జ్ గోపు మల్లారెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, పోలు రాము, బండారి రమేష్, నగునూరి శ్రీనివాస్, మామిడి నరేందర్ రెడ్డి,కాల్వ మల్లేశం, శ్రీకాంత్ గౌడ్,సంఘం శ్రీనివాస్, లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, సమద్ ఆశిక్ భాష, శ్రీనివాస్ యాదవ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం



ముత్తారం.డిసెంబర్.09.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండలంలోని వివిధ గ్రామాలలో ఇల్లు కట్టుకుందామంటే ఇసుకతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గృహ నిర్మాణాల అవసరాలకు మానేరు నుండి ఇసుకను వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా జిల్లా పీసీసీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు కోరారు.

# టీ యూ డబ్ల్యూ జే కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా టీవీ 9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక



**కరీంనగర్ టౌన్, డిసెంబర్9(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే ఎన్నికలలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోసం కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల బాధ్యులు తనపై గౌరవం ఉంచి , ఏకగ్రీవం కోసం అందించిన సహాయ సహకారాల కు , అండగా నిలిచిన తోటి జర్నలిస్టులందరికీ సంపత్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సంపత్ ను పలువురు జర్నలిస్టులతో పాటు, మిత్రులు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ గా తన సారథ్యంలో జర్నలిస్టు సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంపత్ తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోనీ కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి-రవీందర్ అధ్యక్షతన తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ బస్టాండ్ కూడలి వద్ద జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ మందు తాగి దీక్ష చేసిన కేసీఆర్ తో తెలంగాణ రాలేదని పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి నాయకులు సోనియాగాంధీని ఒప్పించి, మెప్పించి తెలంగాణ తీసుకోవచ్చారని తల్లి సోనియమ్మ లాబపేక్ష లేకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని వచ్చిన తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశాడని కేసీఆర్ నాశనం చేసిన తెలంగాణను రేవంత్ రెడ్డి బాగు చేయడానికి కంకణం కట్టుకున్నాడని తెలిపినారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పోడేటి బిక్షపతి మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే తెలంగాణ ఎప్పటికీ వచ్చేది కాదని తెలంగాణ తెచ్చిన ఘనత ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని కొనియాడినారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెక్కల నారాయణరెడ్డి ,మాట్ల రమేష్, పుల్లూరి శ్రీనివాసరావు ,బొల్లం రాజరెడ్డి ,మాట్ల రవీందర్, డాక్టర్ మౌటం కుమారస్వామి, చెరిపెల్లి రామచంద్రం ,కెత్తే రవి, ఇంద్రసేన ,మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ ,కెత్తే విజయేందర్ ,కిన్నర కృష్ణమూర్తి ,గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ ,మిల్కూరి శ్రీనివాస్ ,చకిలం దయాకర్, వంటకాల అనిల్ రెడ్డి ,ఉరుసు తిరుపతి ,నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపల్లి ప్రభాకర్, విష్ణుదాసు వంశీధర్ రావు,

మారేపల్లి మొగులయ్య, ఇజ్జిగిరి దేవేందర్, కంభంపాటి ప్రసాద్, ఆన్ కార్ అశోక్ జి, కొండ రమేష్ ,మారేపల్లి మహేష్, డాన్ తిరుపతిరెడ్డి, శనిగరపు రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...అనంతరం నూతనంగా కమలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్నికైన దూడ శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన కొండపాక మనీష్, మరియు యువజన కాంగ్రెస్ బృందాన్ని కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి-రవీందర్ సన్మానించినారు..

## జీవశాస్త్ర ప్రతిభ పోటీలకు కేజీబీవీ విద్యార్థినిలు ఎంపిక



**ముత్తారం.డిసెంబర్.09.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయంలో మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలను సోమవారం నిర్వహించారు.ఈ పోటీలకు వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరు కాగా కేజీబీవీ పాఠశాల విద్యార్తినీలు టి.సహస్ర మొదటి స్థానం,ఎం.సాయికీర్తన రెండవ స్థానంలో నిలిచి ఈ నెల 18 న జరగనున్న జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలకు వీరు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థినిలను అభినందించి జిల్లా స్థాయి పరీక్షల్లో విజయం సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.

## సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో శ్రీమతి సోనియా గాంధీ 79 వ జన్మదిన ఉత్సవాల్లో భాగంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగినది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ యొక్క సేవలు దేశానికి ఎంతో అవసరం అని కొనియాడరు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడాలని ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్ కోరడం జరిగినది ,ఈ కార్యక్రమంలో పోడేటి బిక్షపతి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ధర్మల శ్రీకాంత్ అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడం శ్రీకాంత్. ఉపాధ్యక్షుడు చేరాల రోహిత్. కుమ్మరి ప్రశాంత్. మొగిలిచర్ల శ్రీనివాస్. సన్నీ. అనిల్ .ఆసిఫ్. తేజ .పోడేటి బిక్షపతి.ఎన్ ఎస్ సి ఐ అధ్యక్షుడు బోయిని హనుమాన్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

ముత్తారం.డిసెంబర్.09.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సిఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ నేటి నుండి ప్రారంభమవుతాయని ముత్తారం ఎంపీడీవో సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల స్థాయిలో నేటి నుండి ఈ నెల 12 వరకు,జిల్లా స్థాయిలో 16 నుండి 21 వరకు కొనసాగుతాయని అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలు 27 న ప్రారంభమై జనవరి 01,2025 వరకు చేపడుతారని తెలిపారు.ఈ పోటీలు జడ్పీ పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**లక్షెట్టిపేట, డిసెంబర్ 9:(క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలో స్థానిక విశ్రాంతి భవన ఆవరణలో సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మర్చిపోరన్నారు. మిగులు బడ్జెట్ను టిఆర్ఎస్ పార్టీకి అందజేస్తే అప్పులపాలు చేసిందని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉంటారని తెలిపారు ఇందిరమ్మ పాలన పాలనలో నిరుపేద ప్రజలు చల్లగా ఉండాలని సోనియాగాంధీ ఆంగ్లం ఆకాంక్షను అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల కోసం 6 గ్యారంటీలను విజయవంతం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరిఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు రాందేని వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు షాహిద్ అలీ, నాయకులు కొత్త వెంకటేశ్వర్లు వెంకట్ స్వామి గౌడ్, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ పట్టణ యూత్ కాంగ్రెస్

## అధ్యక్షుడిగా సముద్రాల విష్ణు



**సుల్తానాబాద్, డిసెంబర్ 09( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాంధీనగర్ కు చెందిన సముద్రాల విష్ణును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు నియమించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకురి అవినాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి నియాకామనికి సహకరించిన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ , సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూర్ అవినాష్ ,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు గోరే , అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, పట్టణ మాజీ అధ్యక్షులు దున్నపోతుల మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు అంతటి లక్ష్మణ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సముద్రాల విష్ణు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు యూత్ కాంగ్రెస్ అభివృద్ధి కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకం పట్ల పలువురు యూత్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు

## ముత్తారంలో ఘనంగా సోనియా గాంధీ జయంతి వేడుకలు



ముత్తారం.డిసెంబర్.09.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యకుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ను రిపేర్ చేయించి విద్యార్థులకు వేడి నీళ్లు అందించాలని వినతి



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం దేవంపల్లి గురుకులంలో సోలార్ సిస్టం పని చేయకపోవడంతో చలికాలంలో విద్యార్థులు స్నానం చేయడానికి ఇబ్బందిగా ఉందని వాటిని రిపేర్ చేయించి విద్యార్థులకు వేడి నీళ్లు అందించాలని జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో విద్యార్థుల తల్లిదండ్రులు మహంకాళి ప్రవీణ్ కుమార్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత , దేవంపల్లి పేరెంట్ మొగురం రమేష్, బరిగేల ఆంజనేయులు, దాసరపు సంపత్, సంపత్ కుమార్ లు అదనపు కలెక్టర్ ప్రాఫుల్ దేశాయ్ కి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన అదనపు కలెక్టర్ ఈ విషయంపై వెంటనే తగిన పరిష్కారం కనుగొనాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అదనపు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సర్పచ్‌లు ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




**ధర్మారం.డిసెంబర్ 9 (ది క్రైమ్ న్యూస్) :** పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలు దేరిన మాజీ సర్పంచ్ లను అక్రమ అరెస్టు చేసిన ధర్మారం పోలీసులు. అరెస్ట్ లో ఉన్న సర్పంచ్ లు ఆరుగురు. శాయంపేట సర్పంచ్ చెనెల్లి సాయికుమార్, ఖిలవనపర్తి సర్పంచ్ సాగంటి కొండయ్య, గోపాల్ రావుపేట సర్పంచ్ జనగాం అంజయ్య, మేడారం సర్పంచ్ శంకరయ్య, బొట్ల వనపర్తి సర్పంచ్ రేడపాక శ్రీనివాస్, మల్లాపూర్ సర్పంచ్ గంధం నారాయణ, అరెస్టు అయ్యారు..

## నేమూరి శంకర్ గౌడ్ కు జనసేన నాయకుల ఘన స్వాగతం



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జనసేనపార్టీని బలోపేతం చేసేందుకు జనసేన, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు కూటమిగా ఏర్పడి రానున్న జనరల్ బాడీ ఎలక్షన్లో ముందుకు పోయేందుకు మూడు పార్టీల ముఖ్య నాయకులతో జిల్లా కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ పడాల ప్రసాద్ గౌడ్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ నేమూరి శంకర్ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ వెంకటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**ధర్మపురి నవంబర్ 9, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలని సోమవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని స్థానిక నంది చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, రవి, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట డిసెంబర్ 9 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో స్పందన అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన పురస్కరించుకొని, జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి, పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్ మాట్లాడుతూ దశాబ్దాల కల నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి మార్గాలు సుగమం చేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 2004లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకొని, 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి ప్రత్యేక చొరవ చూపించి, ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసిన ఘనత గౌరవ శ్రీమతి సోనియా గాంధీ గారిది. దేశవ్యాప్తంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పట్ల విభిన్న వాదనలు వచ్చిన ఎన్ని అడ్డంకులు వచ్చిన, పక్క రాష్ట్రంలో పార్టీ నష్టపోతున్న అవేవీ ఆలోచించకుండా తెలంగాణ ప్రజలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి ఘనత సోనియా గాంధీ ది. సోనియా గాంధీ ది త్యాగాల కుటుంబం. దివంగత ప్రదానులైన తన భర్త, అత్త ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేస్తే, ఎక్కడ ధైర్యం కోల్పోకుండా పార్టీ పగ్గాలు చేపట్టి తన నాయకత్వంలో పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి, సోనియా గాంధీ  ఈ దేశానికి ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికి ఆ పదవిని త్యాగం చేసి, ఈ దేశ తోడ్పాటులో, ఈ దేశ అభివృద్ధిలో అనేక సంస్కరణలు తీసుకురావడానికి విశేష కృషి చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేదల పక్షపాతిగా పేదల అభివృద్ధి కోసం పాటుపడేదిగా దేశ ప్రజలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసే విధంగా ఉంటుంది. పేద ప్రజలకు చేతి నిండా పని దొరకాలని వలసలు ఆగాలని ఆ రోజు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని, చిరు వ్యాపారులకు రక్షణగా ఉండాలని వీధి వ్యాపారుల రక్షణ చట్టాన్ని, దేశ పౌరులకు విద్య కచ్చితంగా అందాలని నిర్బంధ విద్యా హక్కు

చట్టాన్ని, దేశ పౌరులకు ప్రభుత్వాలు చేసే నిర్ణయాలు ఆ సమాచారం అందుబాటులో ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక సవరణ చట్టాన్ని, ఆదివాసీల అటవీ చట్టాన్ని, మొదలైనటువంటి అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రతిష్టాత్మకమైనటువంటి నిర్ణయాలు చేసి దేశ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న చరిత్ర సోనియమ్మ ది.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చాక అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం చేసింది. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. ఈ నష్టాన్ని అధిగమించడానికి ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే సోనియా గాంధీ గారి నాయకత్వంలోబీ ఇందిరమ్మ స్ఫూర్తితో, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం సహచర మంత్రివర్గం సంవత్సర కాలంలోనే అనేక సంస్కరణలు చేసి తెలంగాణ సబ్బండ వర్గాలకు మంచి చేసే విధంగా, తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు చేయడం జరుగుతుంది.పదేళ్లలో రైతు రుణమాఫీ బకాయిలతో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు నింపింది టిఆర్ఎస్ ప్రభుత్వం. మరీ ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులని రుణ విముక్తిని చేసి, యావత్ దేశానికి ఆదర్శంగా నిలబడ్డది. గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు జరిగినటువంటి అన్యాయాన్ని ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 50 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పౌరులకు మంచి విద్య అందించాలని ముఖ్య ఉద్దేశ్యంతో గతంలో ఎన్నడు లేని విధంగా, విద్యా కమిషన్ అనే ఒక ప్రతిష్టాత్మకమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల నిలుపుతూ, ఆనవాళ్లకు జీవం పోస్తూ, తెలంగాణ అస్తిత్వాన్ని నిలుపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం. ఈ రకంగా అన్ని వర్గాలను పెద్దపీట వేస్తూ గత పది యేండ్లలో లేని అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం చేస్తూ ఈ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.సోనియమ్మ పుట్టిన రోజు సందర్భంగా, స్పందన అనాథ ఆశ్రమంలో పిల్లలతో కలిసి సోనియమ్మ జన్మదినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందంటూ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తోపాటు హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లూరి రాహుల్, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెపు సారంగపాణి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక, కిసాన్ కాంగ్రెస్ నాయకులు పరుశురాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి పూదరి శివ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, మండల కార్యదర్శి వొళ్ళాల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు దొడ్డే శ్రీకాంత్, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ వైద్యులను నియమించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు కట్కుకూరి అశోక్ రెడ్డి డిమాండ్

**అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు కరువు?.**



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్)**హనుమకొండ జిల్లా హుజురాబాద్ కమలాపూర్ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ గతంలో మంజూరు చేయడం జరిగింది. ఈ ఆసుపత్రి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ నుంచి గత రెండు సంవత్సరాల క్రితం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా 30 పడకల ఆసుపత్రిగా అనుమతులు పొందింది అప్పటినుండి ఇప్పటివరకు రోజురోజుకి రోగుల సంఖ్య పెరుగుతున్న  సరియైన డాక్టర్లు(వైద్యులు) మాత్రం అందుబాటులో లేరు కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ కి అన్ని రకాల సదుపాయాలను ఎక్స్రే, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ సంబంధించిన ల్యాబ్స్ అన్ని రకాల రోగనిర్ధారణకు సంబంధించిన యంత్రాలు పరికరాలు మరియు వివిధ ఆపరేషన్స్ కు సంబంధించిన పరికరాలు మరియు డెడ్ బాడీలను(మార్చురీ) భద్రపరచడానికి రిఫ్రిజిరేటర్స్ పోస్టుమార్టం రూమ్స్ పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయి కానీ వాటిని ఉపయోగించడానికి సరియైన వైద్యులు లేక ఈ పరికరాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి ఎంబిబిఎస్ చేసిన వైద్యులు డిప్యూటేషన్ మీద ఇతర హాస్పిటల్ నుంచి వచ్చి పోతున్నారు తప్ప కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పర్మినెంట్ గా చికిత్స చేసే వైద్యులు లేరు ప్రత్యేక నైపుణ్యం కలిగిన డాక్టర్లు (స్పెషలిస్ట్) అసలే అందుబాటులో లేరు ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు కూడా సుదూర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఎక్కువ మొత్తంలో దవఖాన ఖర్చులు ఎక్కువ అప్పుల పాలు అవుతున్న పరిస్థితులు చాలా ఉన్నాయి కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పర్మినెంట్ వైద్యులను మరియు ప్రత్యేక వైద్య నిపుణులు ల్యాబ్ టెక్నీషియన్స్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది, లేని పక్షంలో కమలాపూర్ మండల ప్రజల తరఫున పెద్ద ఎత్తున నిరసన మరియు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు..

# శరణుఘోషతో మారుమోగిన అయ్యప్ప స్వామి పడిపూజ



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శరణు ఘోషతో మారుమోగిన అయ్యప్ప స్వామి పడిపూజ వివరాల్లోకెళ్తే నేరెళ్ల అశోక్ గౌడ్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవాసమితి ఆలయ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల అశోక్ గౌడ్ నేటికీ 18వ సంవత్సరం కావున అయ్యప్ప స్వామి 18వ పడిపూజ మహోత్సవం నిర్వహించారు. స్వాములు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పాటలు పాడారు పూజ అనంతరం భిక్ష (అన్నదానం) నిర్వహించారు అనంతరం వస్త్రధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఇందుర్తి జానకి రామారావు, గురు స్వామి రఘునందన్ శర్మ శాస్త్రి , అఖిలభారత అయ్యప్ప సేవా సమితి జిల్లా సహాయ కార్యదర్శి పేరుమండ్ల సమ్మయ్య గౌడ్, భూపతి శివశంకర్, సింగిరి కొండ యుగేందర్, జడల సాంబయ్య, మాటేటి రాజేశం, శ్రీనాథ్ శాస్త్రి, పొలాస రాజు, దుందుకూరి రాజు, దేశిని ఐలయ్య గౌడ్, రవీందర్, పంగిడిపల్లి శ్రీనివాస్, పల్లె నరేందర్ రెడ్డి, రామగిరి శ్రీధర్, తవుటం కరుణాకర్, మౌటం కుమారస్వామి, సురేష్, రమేష్, మరియు అన్ని గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వామి గురు స్వాములు మరియు స్వాములు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..

# జమ్మికుంటలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట డిసెంబర్ 9 (ది క్రైమ్ న్యూస్)**
జమ్మికుంట పట్టణంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత నాలుగు కోట్ల ప్రజల 60 ఏళ్ల కలను సహకారం చేసిన సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.అనంతరం హైదరాబాదులో జరిగే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు పట్టణం నుండి భారీ ఎత్తున హైదరాబాద్ కు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పరశురామారావు కిసాన్ సెల్ అధ్యక్షులు పూదరి రేణుక మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి పూదరి శివ పాతకాల అనిల్, పంజాల అజయ్, మైస మహేందర్, రాజేశ్వరరావు, రామ్ రాజబాబు, తిరుపతి శ్రీనివాస్ బుడిగె శ్రీకాంత్, తోట స్వప్న పిడుగు భాగ్య లింగారావు, దొడ్డ సదానందం దొడ్డ శ్రీకాంత్, మైస రమేష్, పింగిలి రాకేష్, బోనగిరి ప్రశాంత్ దేశిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే...

## కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కదిరే మహిపాల్ రెడ్డి



**జమ్మికుంట డిసెంబర్ 9 (ది క్రైమ్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు.బీజేపీ జమ్మికుంట పట్టణ బూత్ కమిటీల ఎన్నికల సహాయోగి గా ఈరోజు పట్టణం లోని పలు బూత్ కమిటీల నియామకం లో వారు పాల్గొన్నారు.163,వ బూత్ అధ్యక్షుడిగా వీణవంక శివ, 164 బూత్ అధ్యక్షుడిగా బల్సుకూరి సురేష్,165వ బూత్ అధ్యక్షులుగా వేముల జగన్,166వ బూత్ అధ్యక్షుడిగా ఉడుగుల మహేందర్, 204 వ బూత్ అధ్యక్షుడిగా ఎనమనగండ్ల రామస్వామి ల ను నియమించడం జరిగింది. నూతనంగా నియామకమైన బూత్ అధ్యక్షులను మహిపాల్ రెడ్డి అభినందించారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలుసుకొని మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకొనే విధంగా ఇప్పటి నుండే కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటి, ఇంటికి తీసుకెళ్లాలని తెలిపారు.



రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం జరిగిందని మహిపాల్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలపై ప్రజలకు తెలియజేసి,బీజేపీ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, పట్టణ ఉపాధ్యక్షురాలు ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి పట్టణ కార్యదర్శిలు మోడెం రాజు, బల్సుకురి రాజేష్ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుపా రాణి రాపర్తి అఖిల్ బొజ్జ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



ముత్తారం.డిసెంబర్.09.(ది క్రైమ్ న్యూస్):పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సీఎం ఇంటి ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను సోమవారం రోజు తెల్లవారుజామున ముత్తారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.మాజీ సర్పంచులు మాట్లాడుతూ అరెస్టులు సరికాదని రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచులు ఎర్రం శారద-శ్రీనివాస్,ఉప్పుల సుగుణ-శ్రీనివాస్,గాదం స్రవంతి- శ్రీనివాస్, ఉన్నారు.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా ఉప్పల్ కూడలి వద్ద కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి ఓదెలు ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కొండ రమేష్, మహమ్మద్ అంకుషావలి, పసునుటి చంద్ర మొగిలి, దండ బోయిన లింగమూర్తి, విష్ణు భక్తుల రవి, సంపత్, కుమార్ స్వామి తిరుపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాలయంలో మహా అన్నదానం...

**జమ్మికుంట డిసెంబర్ 9 (ది క్రైమ్ న్యూస్)**
పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) దేవస్థానం లో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నాయకత్వంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో గౌరవనీయులు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ గారి 78వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.శివాలయంలో సోనియా గాంధి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం నిరుపేదలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాషా,కసుబోజుల వెంకన్న అద్వర్యంలో శ్రీమతి సోనియా గాంధి జన్మదిన సందర్భంగా హన్ మాన్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు కసుబోజుల వెంకన్న మరియు సాయిని రవి మాట్లాడుతూ సోనియా గాంధి రెండు పర్యాయాలు ప్రధానిగా అవకాశాలు వచ్చినా త్యాగం చేసి దేశ ప్రజల సంక్షేమం కోరుకున్న మహనీయురాలని, తెలంగాణ ఇచ్చిన ప్రధాత అని కొనియాడారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నిదులు, నియామకాలు, నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు, విద్యార్థులు ఎన్నో



ఉద్యమాలు,పొరాటాలు,ప్రాణ త్యాగాలు చేశారని తెలంగాణ ప్రజల గోస చూసిన సోనియా గాంధి మనసు చలించి పోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో దైర్య సాహసం చేసి తెలంగాణా ప్రజల మనుగడను దృష్టిలో పెట్టుకొని దేశంలోని ఎంపీ లను ఒక్క తాటిపై నిల్పోబెట్టి తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించి బిల్లు పాస్ చేయించి ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఘనత సోనియా గాంధి కే దక్కుతుందని ఈసందర్భంగా తెలియజేస్తూ ఆమె ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడుని కోరుకుంటూ రాబోయే రోజుల్లో భారతదేశానికి శ్రీ రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేసి భారత దేశాన్నీ సుభిక్షంగా, అబివృద్ధి బాటలో నడిపించాలని కోరుకుంటూ మళ్ళీ ఒకసారి సోనియా గాంధి కి కాంగ్రెస్ పార్టీ తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి,24 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సాయిని రమా, ఎండి. సలీం పాషా,చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,అరుకాల కార్తీక్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,పందిళ్ళ శంకర్,విజయగిరి శ్యాం,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, గడ్డం రమేష్,అకినపెల్లి మహేందర్, కటుకోజ్వుల శ్రీనివాస్, సత్యనారాయణ, ఎన్ ఎస్ యు ఐ , యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ...



**జమ్మికుంట డిసెంబర్ 9 (ది క్రైమ్ న్యూస్):**
అంగన్వాడీ స్కూళ్లలోనూ ఇక నుంచి యూనిఫామ్ ఉండనుంది. ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చిన్నారులకు యూనిఫామ్ అందించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. ఈ ఏడాది నుంచే అమల్లోకి రానుంది. ఒక్కో విద్యార్థికి జత చొప్పున పంపిణీ చేయనుండగా.. ఇప్పటికే క్లాత్ జిల్లాకు చేరుకుంది. వచ్చే నెల మొదటి వారంలో యూనిఫామ్ పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులకు సర్కారు ఉచితంగా రెండు జతల యూనిఫామ్ అందిస్తున్నది. ఇందులో భాగంగా జిల్లాలో ప్రస్తుతం ఒక జత ఇవ్వగా, త్వరలో రెండో జత ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.యూనిఫారమ్ పంపిణీ పాఠశాల హెచ్ఎం, పాఠశాల సార్ ఆశా కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.జమ్మికుంట -2హెచ్ ఎం శకుంతల, దేవేందర్,అంగన్వాడీ టీచర్ - స్వరూప, ఆయ - అరుణ,ఆశా వర్కర్ - రామ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ త్యాగం వెలకట్టలేనిది



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** రాజకీయాల్లో సోనియా గాంధీ అంకితభావం గల నాయకురాలని, ప్రధాని పదవిని సైతం త్యాగం చేసిన చరిత్ర ఆమీదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు కొనియాడారు. ఏఐసీసీ అగ్రనేత,సోనియా గాంధీ జన్మదిన వేడుకలు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం తోపాటు గాంధీ సెంటర్ లో సోమవారం మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్తె అమూల్య పుట్టినరోజు కావడంతో ఆ చిన్నారి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి టపాకాలు కాల్చి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు.. మాట్లాడుతూ తెలంగాణ కల సాకారం కావడానికి సోనియా గాంధీ కారణమని తెలిపారు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల బాటలోనే దేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రభల శక్తిగా మార్చడంలో సోనియా గాంధీ పాత్ర కీలకమన్నారు.ఆమె నాయకత్వంలో కుమారుడు రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తు నాయకుడిగా ఎదిగాడన్నారు. సోనియా గాంధీ ఆదేశాల్లో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు.గాంధీభవన్ సాక్షిగా హస్తం సిద్దాంతాలు,ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ ప్రజల కోసమే పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్కూటి గజానంద్, దొంగరి రేవతి శంకర్,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, సంధ్య రాణి భాస్కర్ రెడ్డి,మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి,గుండాల నర్సయ్య, టి.బిక్షం గౌడ్, రవీంద్ర చారి, చెవిటి సధాకర్,కొమరయ్య, వరప్రసాద్,వెంకన్న,తండా రవి, వెన్నెం సోమిరెడ్డి,వెంకట్ రెడ్డి,అలువాల సోమయ్య,ప్రవీణ్ యాదవ్, వెలుగు మహేశ్వరి, దేవేందర్ రాజు,మల్లారెడ్డి,వల్లపు యాకయ్య, పుష్ప నాదం,హేమంత్, అనిత,చిదిరాల రవి, మనోహర్, కిషన్ రెడ్డి,తోట అశోక్, నడిగడ్డ మధు,రమేష్ నాయక్,అమల, రాణి,గిరిధర్, ప్రవీణ్ రెడ్డి, యశోద పాల్గొన్నారు.

దళిత విద్యార్థులకు అందని ద్రాక్షగా

## వ్యవసాయ విద్య : నారపాక అశోక్

- భారతీయ జనతా పార్టీ యువ నాయకులు..

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి)** జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ ఇప్పించాలని గౌరవ జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) %దీ.వా% లత గారికి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సంధర్భంగా కొడిమ్యాల మండల పార్టీ కార్యదర్శి పొనుగంటి రమణాచారి తో కలిసి నారపాక అశోక్ మాట్లాడుతూ 2023సంవత్సరంలో గత ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల మంజూరు చేసి వెంటనే ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇచ్చి 2023 డిసెంబర్ నెలలో కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ లో ప్రారంభించి, బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం తరగతులను నిర్వహిస్తున్నారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో గురుకులాలను అంధకారంలోకి నెట్టివేస్తూ షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు, 2024 - 2025 విద్యా సంవత్సరంనకు సంబంధించి అర్ధ సంవత్సరం పూర్తి అవుతున్నా కూడా ఇప్పటివరకు అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం లేదని దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థినిలందరికీ ఉన్నత విద్యను దూరం చేసినట్లు అవుతుందన్నారు.ప్రవేశాల ప్రకటన ఆలస్యం చేయడం నిమ్నజాతి వర్గాలను అణచివేయాలనే రెడ్డి కుల, అగ్రవర్ణాల కుట్రలో భాగమే అని దళిత సమాజం భావించక తప్పదని, గత ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్నా కూడా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖకు ఇప్పటివరకు మంత్రి లేకపోవడం ఈ శాఖను రేవంత్ రెడ్డి తన దగ్గర పెట్టుకొని కావాలనే గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాడని ఆరోపించారు. వెంటనే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిపి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ కు మంత్రిని నియమించాలని గురుకులాల పైన శ్రద్ధ వహించి సంపూర్ణ సమాచారం తెప్పించుకొని సౌకర్యాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. 2024 - 2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఇప్పటికే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ కళాశాల కరీంనగర్ వంటి కాలేజీలలో అడ్మిషన్ ప్రక్రియ పూర్తి అయిపోయినందున తక్షణమే ప్రభుత్వం స్పందించి జగిత్యాల జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలకు ప్రవేశాల ప్రకటన విడుదల చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కి పునాదులు వేయాలని లేకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేశాలకు ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని ప్రభుత్వ అసమర్ధతతో మరింత ఆలస్యం జరిగితే జరిగే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని ప్రభుత్వాన్ని నారపాక అశోక్ హెచ్చరించారు..

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఎండపల్లి, డిసెంబర్09(ది క్రైమ్ న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ సర్పంచ్ మురళి గౌడ్, బొప్ప తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు పూదరి రమేష్, మాజీ ఉపాసర్పంచ్ సందీప్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉదయ్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు వాడ్కాపురం రవి, సోషల్ మీడియా ఇంచార్జి గుమ్ముల వెంకటేష్, డైరెక్టర్స్ పోలోజు శ్రీనివాస్, జూపక ప్రవీణ్, దూడ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్, తిరుపతి, సత్యం, సుధాకర్, రాజయ్య, రాకేష్, నరేష్, నాయకులు శ్రీకాంత్ రావ్, మెరుగు నరేష్, శశి జితేందేర్, విశ్వాస్, పవన్, నర్సయ్య, మల్లేష్, రవి, దిలీప్, సంతోష్, హరి, అజయ్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు దేవతా సోనియాగాంధీ పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్, డిసెంబర్ 09( ది క్రైమ్ న్యూస్ ):** తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ దేవత అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సోనియాగాంధీ నీ ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ధన్యాక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్, దుగ్యాల సంతోష్ రావు, అమ్మిరీశెట్టి రాజలింగం, అమినోద్దీన్( నన్ను), చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, దున్నపోతుల రాజయ్య, గదాసు రవీందర్, పొన్నం చంద్రయ్య గౌడ్, ఎండి, రఫీక్ పలువురు పాల్గొన్నారు..



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఎండపల్లి,డిసెంబర్ 09(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎలుక రాజు యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ద్వారానే తెలంగాణ ప్రజల గత 60ఏళ్ల కల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే, ఆంధ్రాలో తన పార్టీకి మనగడ ఉండదని తెలిసినా కూడా సావాసం చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గత పదేళ్లుగా పరిపాలించి అప్పుల ఊబిలోకి దించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దని, ప్రస్తుతం ప్రజా పాలనలో సోనియాగాంధీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రమంతా, అలాగే ధర్మపురి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి రాజేశం, తనువుల సత్యనారాయణ గౌడ్, ఎలుక శంకరయ్య, గుమ్ముల శ్రీనివాస్, అల్లంల రాజయ్య, కోమటిపల్లి అఖిల్, గుమ్ముల బుచ్చయ్య, బోరే స్వామి, ధర్మాజీ లక్ష్మణ్, మోతే రాజయ్య, పల్లికొండ సతీష్, యాదగిరి, మంచినీళ్ళ కుమారస్వామి, పల్లికొండ మల్లేష్, చెరుక మల్లేశం, గుమ్మల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ఆందోళన

- 18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్
- కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు
- ఆశా వర్కర్లపై చేయి చేసుకున్న పోలీసులు
- ఇద్దరు ఆశా వర్కర్ల పరిస్థితి విషమం
- ఆశా వర్కర్లపై దాడిని ఖండించిన హరీశ్‌రావు
- మాతృమూర్తులపై మగ పోలీసులతో దౌర్జన్యామా..?
- సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యా లయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్‌ఎస్ కార్యకర్తల ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కార్యాలయం వద్ద పోలీసులు అత్యు త్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసు లు అసభ్యకర పదజాలంతో దూషించారు. ద్దరు ఆశా వర్కర్లు సొమ్మసిల్లి పడిపోయారు. ఆ ఇద్దరిని పోలీసులు పట్టించుకోలేదు. చివరకు మిగతా ఆశా కార్యకర్తలు వారిద్దరిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సంతోష అనే ఆశా వర్కర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వారికి వైద్యం అందిస్తున్నామని ఉస్మానియా డాక్టర్లు పేర్కొన్నారు. ఉస్మానియాలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు పరామర్శించారు. ఆశా వర్కర్ల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను బీఆర్‌ఎస్ నేతలు ఆదేశించారు. ఇక ఆశా వర్కర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసుల తీరును బీఆర్‌ఎస్ నేతలు ఖండించారు. ఏసీపీ, సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నమని గొప్పలు చెబుతూ, మరో వైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశా తల్లులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయ హస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు చేయాలంటూ ఆశా అక్కా చెల్లెళ్లు రోడ్డెక్కితే పోలీసులతో ఇష్టారీతిన కొట్టించడం దుర్మార్గం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా? సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా? తెలంగాణ ఏర్పాటుకు మందు ఆశాల గౌరవ వేతనం రూ. 1500 మాత్రమే ఉంటే, కేసీఆర్ రూ. 10 వేలకు పెంచి వారి సేవలను గుర్తించారు, వారిని గౌరవించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రశ్నిస్తే పోలీసులతో పళ్లూడగొట్టించే దుర్మార్గ వైఖరిని అవలంబిస్తూ, ఆశాల ఆశలపై నీళ్లు చల్లుతుండటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఈ పరిణామాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గ్రామ ప్రజలందరికీ మాతృమూర్తులుగా వ్యవహరిస్తున్న ఆశా వర్కర్లపై మగ పోలీసులతో దౌర్జన్యామా..? అని సీఎం



రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లులపై ఏమిటీ దుర్మార్గం..? అని రేవంత్‌పై కేటీఆర్ మండిపడ్డారు. ఆశా వర్కర్లు మీకు తల్లుల్లా కనిపించడం లేదా..? ఏం పాపం చేశారని నడిరోడ్డుపై లాగిపారేస్తున్నారు..? దళిత, బహుజన ఆడబిడ్డలపై ఇంతటి అరాచకమా..? హెూంమంత్రిగా ఉన్న మీకు ఆడవాళ్లంటే అంత చులకనా..? ఇందిరమ్మ రాజ్యమంటే అణచివేతలు, అక్రమ అరెస్టులేనా..? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు కానీ.. ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని అమలుచేస్తున్నా రంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మీ సర్కారు దాష్టీకానికి ఆశా నాయకురాలు సంతోషిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఆమెకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేకపోతే ఆశా వర్కర్ల ఆగ్రహజ్వాలను తట్టుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# ఐసిస్ శిబిరాలపై అమెరికా దాడులు

- అధికారికంగా ప్రకటించిన అమెరికా
- ఐసిస్ మళ్లీ బలపడకుండా దాడి చేశామన్న జో బైడెన్
- సిరియాలో అనూహ్య పరిణామాలు
- సిరియా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న భారత్



**సిరియా:** సిరియాలో అనూహ్యమైన పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్ నగరాన్ని స్వాధీనం చేసుకోవడంతో ఆ దేశ అధ్యక్షుడు బషర్ అల్ అస్సాద్ కుటుంబాన్ని తీసుకొని రష్యాకు పారిపోయినట్టుగా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న అస్సాద్ పాలనకు ముగింపు పడింది. కాగా సిరియాలో అంతర్యుద్ధం పరిస్థితులను అదునుగా భావించిన అగ్రరాజ్యం అమెరికా ఉగ్రవాద సంస్థ ఐసిస్ స్థావరాలపై దాడులు మొదలు పెట్టింది. అస్సాద్ రష్యాకు పారిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే ఐసిస్ లక్ష్యాలపై ఆదివారం డజన్ల కొద్దీ దాడులు చేసింది. దేశంలో నెలకొన్న అంతర్యుద్ధ పరిస్థితులను అవకాశంగా మలచుకొని తిరిగి బలపడాలని ఐసిస్ చూస్తోందని, తాము అలా జరగనివ్వబోమని, 'స్పష్టమైన ఆలోచన'తో ఐసిస్ లక్ష్యాలపై దాడులు జరిపామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఈ మేరకు అధ్యక్ష భవనం నుంచి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా ఐసిస్ స్థావరాలపై ఆదివారం దాడులు జరిపామని, తమ యుద్ధ విమానాలు డజన్ల కొద్దీ శిబిరాలను తాకాయని యూఎస్ మిలిటరీ నిర్ధారించింది. బీ-52, ఎఫ్-15, ఏ-10తో పాటు యూఎస్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన విమానాలను ఉపయోగించి సెంట్రల్ సిరియాలోని 75కు పైగా లక్ష్యాలపై దాడులు చేశామని అధికారిక ప్రకటనలో పేర్కొంది. కాగా సిరియాలో అధ్యక్షుడు అస్సాద్ పాలన పతనమవ్వడం న్యాయమేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. దీర్ఘకాలంగా బాధపడుతున్న సిరియా ప్రజలకు ఇది చారిత్రాత్మక అవకాశమని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు బషర్ అల్ అస్సాద్, అతడి కుటుంబం రష్యా పారిపోయి అక్కడ ఆశ్రయం పొందినట్లు కథనాలు వెలువడుతున్నాయి. కాగా గత ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న అస్సాద్ కుటుంబ పాలనపై ఇస్లామిస్ట్ హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టీఎస్) అనే గ్రూపు మెరుపు దాడికి తెగబడింది. అమెరికా మద్దతున్న ఈ గ్రూపు దళాలు 11 రోజుల్లోనే సిరియాను తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. మరోవైపు పశ్చిమాసియాలో ఎప్పటి నుంచో సంక్షుభిత పరిస్థితులు ఉన్న దేశాల్లో సిరియా ఒకటి. సుదీర్ఘకాలంగా ఇక్కడ అంతర్యుద్ధం నడుస్తోంది. తిరుగుబాటుదారులకు భయపడి దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం సిరియాలో నెలకొన్న సంక్షోభానికి పరాకాష్ఠ. అంతర్జాతీయ సమాజం సిరియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తోంది. తాజాగా, సిరియా అంశంపై భారత కేంద్ర ప్రభుత్వం స్పందించింది. సిరియాలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నా మని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. సిరియాలో మళ్లీ స్థిరత్వం నెలకొనాలని కోరుకుంటున్నామని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. సిరియా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, ఐక్యతను పరిరక్షించుకునేందుకు అక్కడి అన్ని పార్టీలు కలసికట్టుగా పనిచేయాలని సూచించింది. అంతిమంగా సిరియా ప్రజల మనోభా వాలకు అనుగుణంగా శాంతిస్థాపన జరగాలని, ఆ మేరకు రాజకీయ ప్రక్రియ ఉండాలని భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

ఇక, సిరియాలో ఉన్న భారత పౌరుల భద్రత కోసం, రాజధాని డమాస్కస్ నగరంలోని భారత దౌత్య కార్యాలయాన్ని అన్ని వేళలా తెరిచి ఉంచుతున్నట్టు ఆ ప్రకటనలో వెల్లడించింది.

# అవగాహనతోనే అందలం!

భారతీయ బాలికల్లో నెలసరి కాలం.. ఇప్పటికీ అనేక అనుమానాలు, అపోహలతోనే గడుస్తున్నది. దాదాపు 88 శాతం టీనేజీ అమ్మాయిలకు రుతుస్రావం గురించి సరైన అవగాహన లేదని ఇటీవలి ఓ సర్వేలో తేలింది. ఫలితంగా వేల సంఖ్యలో ఆడపిల్లలు.. నెలలో వారంపాటు చదువుకు దూరంకావాల్సి వస్తున్నది. ఇది వారి పురోగతికి అడ్డంకిగా మారుతూ.. భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నది. వారి కలలను దూరం చేస్తున్నది. చైల్డ్ రైట్స్ అండ్ యూ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ 80 కోట్ల మంది బాలికలు, మహిళలు 'రుతుస్రావం' పొందుతున్నారు. వీరిలో 50కోట్ల మందికి.. నెలసరిపై సరైన అవగాహన ఉండటంలేదు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించే సౌకర్యాలు కూడా లేవు. చాలామందికి 'రుతుస్రావం' రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కనీస అవగాహన కూడా ఉండటం లేదు. భారత్ విషయానికి వస్తే.. దాదాపు 23 శాతం మంది బాలికలు.. నెలసరి సమయంలో పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారట. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ క్రమంలో కౌమారదశలో ఉన్న బాలికల్లో రుతుస్రావం గురించిన విద్యను అందించాల్సిన అవసరం ఉన్నది. ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? పరిశుభ్రతను ఎలా పాటించాలి అనే విషయాల గురించి అవగాహన కల్పించాలి. నెలసరి అనేది తమ శరీరానికి అవమానకరమైనది కాదనే విషయం ప్రతి బాలికా తెలుసుకోవాలి. పునరుత్పత్తిలో కీలకంగా ఉంటూ.. తమకు గర్వాన్ని తీసుకొస్తుందనే సంగతిని గుర్తెరగాలి. అప్పుడే.. బాలికలకు సాధికారత, సమానత్వంతోపాటు గౌరవం కూడా దక్కుతుంది.

నెలసరి గురించిన సరైన అవగాహన ఉన్నప్పుడే.. పీరియడ్స్ టైమ్‌లోనూ ప్రతి ఆడపిల్లా భయపడకుండా పాఠశాలకు వెళ్తుంది.



**ఒక విముక్తి మార్గం..** బాలికల్లో రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం.. వారిని ప్రతికూల వాతావరణంలోకి తోసేస్తుంది. నెలసరి ఆరోగ్య అక్షరాస్యత.. వారికి ప్రాథమిక సమాచారం కన్నా ఎక్కువ. చాలామందికి ఒకరకమైన విముక్తి మార్గం కూడా! ఇది ఆడపిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపట్ల మరింత ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. తమ రుతుచక్రాలను సమర్థంగా నిర్వహించడాన్ని అర్థం చేసుకుంటారు. అదే సమయంలో ఏదైనా వైద్య సహాయం అవసరమయ్యే లక్షణాలను గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ రాకుండా చికిత్స తీసుకునే అవకాశం ఉంటుంది. విషయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతోపాటు అబ్బాయిలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే 'నెలసరి' అవమానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో వారుకూడా భాగస్వాములు అవుతారు. చివరిగా.. 'నెలసరి'పై అవగాహన అంటే.. కేవలం సానిటరీ ఉత్పత్తులను అందించడమే కాదు. అమ్మాయిల ఆత్మగౌరవాన్ని కాపాడటం. వారిలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించడం. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి.. ఒక తరాన్ని ప్రేరేపించడం.

# చలికాలం.. చర్మం పైలం!



చలికాలంతోపాటే చర్మ సమస్యలూ మొదలవుతాయి. శీతలగాలులకు ఒంట్లో తేమ తగ్గిపోయి.. దురద, చర్మం పగిలిపోవడం లాంటి ఇబ్బందులు ఎదురవుతాయి. వేడివేడి నీళ్లతో స్నానం చేయడం కూడా.. సమస్యను పెంచుతుంది. ముఖ్యంగా శీతకాలంలో పొడి చర్మం.. ప్రతిఒక్కరినీ ఇబ్బంది పెడుతుంది. జీవనశైలిలో కొన్ని మార్పులవల్ల చలికాలంలో పొడి చర్మం సమస్యనుంచి బయటపడొచ్చు. చలికాలంలో చర్మ సంరక్షణకు అందరూ ఆశ్రయించేది.. మాయిశ్చరైజర్లు, క్రీమ్సనే! అయితే, వీటి రక్షణంతా బయటి నుంచే! అదికూడా తాత్కాలికంగానే! పొడిచర్మం సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే.. చర్మం లోపలి నుంచీ ఆరోగ్యంగా ఉండాలి. ఇందుకోసం ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు –చేర్పులూ చేసుకోవాలి. చర్మం రోజంతా తేమగా ఉండాలంటే.. శరీరానికి తగినంత నీరు అందించాలి. అందుకే, దాహమైనా.. కాకున్నా రోజుకు కనీసం 8 గ్లాసుల మంచినీళ్లు తాగాలి. చలికాలం తీసుకునే ఆహారంలో నెయ్యి, నువ్వుల నూనె ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. స్నానానికి ముందు గోరువెచ్చని నూనెతో శరీరాన్ని మర్దనా చేసుకోవడం వల్ల చర్మానికి కావాల్సిన పోషణ అందుతుంది. రక్త ప్రసరణ పెరిగి.. చర్మం తేమగా ఉంటుంది. ఇందుకోసం బాదం, నువ్వులు, కొబ్బరి నూనెలు ఎంచుకోవడం మంచిది. రెగ్యులర్‌గా ఉపయోగించే సబ్బులను పక్కన పెట్టండి. ఇవి చర్మంలోని సహజ నూనెలను తొలగిస్తాయి. దాంతో చర్మం పొడిబారుతుంది. కలబంద, పసుపు, వేప లాంటి సహజ పదార్థాలున్న సబ్బులను వాడండి. ముఖ్యంగా సున్నిపిండితో స్నానం చేయడం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. నాణ్యమైన నిద్ర చాలా అవసరం. అందుకే, రోజూ కనీసం 8 గంటలు నిద్రపోండి. శీతకాలంలో మామూలు 'టీ'కి బదులుగా.. అల్లం, దాల్చిన చెక్క లాంటి సుగంధ ద్రవ్యాలతో చేసిన 'హెర్బల్ టీ'ని ఎక్కువగా తీసుకోవాలి. ఇవి శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంతోపాటు, బాడీకి కావాల్సిన వేడిని అందిస్తాయి.



# చియాతో చలికి చెక్!

వేసవిలో 'చియా విత్తనాలు' ఓ దివ్యౌషధం! ఎండల్లో ఎదురయ్యే అనేక సమస్యలకు 'చియా వాటర్' అమృతంతో సమానం! అయితే, చలికాలంలోనూ 'చియా సీడ్స్' తీసుకోవడం మంచిదేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. 'చియా వాటర్'తో శీతకాలపు సమస్యలకు చెక్ పెట్టొచ్చని చెబుతున్నారు. సాధారణంగా చల్లటి వాతావరణంలో నీళ్లు తక్కువగా తాగుతుంటారు. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్‌కు గురవడంతోపాటు జీర్ణక్రియ మందగిస్తుం ది. ఈ రెండు సమస్యలకూ 'చియా సీడ్స్' చక్కని పరిష్కారం చూపుతాయి. ఒక గ్లాస్ నీటిలో రెండుమూడు టేబుల్ స్పూన్ల చియా విత్తనాలు వేసి.. రాత్రంతా నానబెట్టాలి. ఆ నీటిని ఉదయం పరగడుపునే తాగితే.. శరీరం రోజంతా హైడ్రేటెడ్‌గా ఉంటుంది. పీచు పదార్థం పుష్కలంగా లభించి.. జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మలబద్ధకం నుంచీ ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా వేధిస్తుంటాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మం తేమను కోల్పోకుండా కాపాడుతాయి. చర్మ సమస్యలను దూరం చేయడంతోపాటు చర్మంపై మచ్చలను తగ్గించేందుకూ సాయపడుతాయి. ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు చర్మ సంరక్షణలోనూ ముందుంటాయనీ, చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తాయనీ జర్నల్ ఆఫ్ డెర్మటోలాజికల్ సైన్స్ పరిశోధన చెబుతున్నది. చియా గింజల్లో యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షించడంలో సాయపడతాయి. ఇందులోని యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి క్యాన్సర్ లక్షణాలు.. కణాల నష్టాన్ని నివారిస్తాయి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అంటేనే.. సాల్మన్ చేపలు గుర్తొస్తాయి. కానీ, వాటిలో కంటే ఎక్కువగా చియా విత్తనాల్లోనే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, వాపును తగ్గించడంలో, మెదడు పనితీరును మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి. క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ముందుంటాయి. యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్‌తో కూడిన చియా విత్తనాలు.. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో కీలకంగా పనిచేస్తాయి.

# దూకుడు తగ్గించాల్సిందే!

ఈకాలం పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతున్నది. పెంపకంలో లోపం, తల్లిదండ్రుల గారాబమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, వారిని అదుపులో పెట్టడానికి అరవడం, తిట్టడం, కొట్టడం చేస్తే.. మరీ మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. అది వాళ్ల ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుంది. కాబట్టి.. పిల్లల్లో దూకుడు స్వభావాన్ని తగ్గించాలంటే, వారిని కాస్త నెమ్మదిగానే దగ్గరికి తీసుకోవాలి. అదెలాగంటే.. %ప్రశాంతతే ప్రధానం: కొందరు పిల్లల్లో కోపం, విసుగు, అసహనం ఎక్కువగా ఉంటాయి. అలాంటివారితో ఎలాంటి సందర్భాల్లోనైనా ప్రశాంతంగానే వ్యవహరించాలి. వారు ఏదైనా తప్పుచేస్తే.. అందరిముందూ కోప్పడకుండా ప్రశాంతంగా వారిని దగ్గరికి తీసుకోవాలి. మీ భావోద్వేగాలు నియంత్రణలోనే ఉన్నాయని పిల్లలకు తెలిసేలా వ్యవహరించాలి. అప్పుడే పరిస్థితి తీవ్రతరం కాకుండా ఉంటుంది. భావోద్వేగాలతో బంధం: పిల్లల్లో ప్రతికూల భావోద్వేగాలు ఉన్నప్పుడే.. వారిలో దూకుడు, నిరాశ, కోపం అనేవి పెరుగుతాయి. అలాంటి సమయంలో కొందరు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. కాబట్టి.. మీ పిల్లలు తీవ్రమైన భావోద్వేగాలకు గురైనప్పుడు వారికి మద్దతుగా నిలవాలి. వాళ్ల ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోవాలి. వారి భావాలను నిర్భయంగా పంచుకోవడానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించాలి. ఏదైనా విషయంలో వారు కలత చెందినట్లు అనిపిస్తే.. వారు ప్రశాంతంగా మారడానికి తగిన సమయం ఇవ్వాలి. వారిని కాసేపు అలా ఒంటరిగా వదిలేయాలి. స్నేహ హస్తం:
పిల్లలతో కఠినంగా ఉండకుండా.. స్నేహితులుగా మెలగండి. వారితో సరదాగా సమయం గడపడం వల్ల పిల్లల మనసులో ఉండే సంకోచాలు దూరమైపోతాయి. స్కూల్ నుంచి రాగానే హోమ్‌వర్క్ చేయమంటూ విసిగించకుండా.. స్కూల్‌లో సమయాన్ని ఎలా గడిపారో తెలుసుకోండి. దాంతో వాళ్లు మీకు మరింత దగ్గరవుతారు. దృష్టిని మళ్లించాల్సిందే: కొన్నిసార్లు పిల్లల దృష్టిని మళ్లించడం కూడా వారిని కూల్ చేస్తుంది. పిల్లలు దూకుడు స్వభావాన్ని మార్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే.. వారికి సపోర్ట్ చేయాలి. ఇవన్నీ కాకుండా, పరిస్థితి మరీ చేయి దాటిపోతున్నట్లు అనిపిస్తే.. చైల్డ్ సైకాలజిస్ట్ లేదా థెరపిస్ట్‌ని కలవడం మంచిది.






# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!

'గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

## తగ్గిన పుష్ప-2 టికెట్ ధరలు


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'పుష్ప2: ది రూల్'. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ సునామీ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం 3 రోజుల్లో ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా టికెట్ రేట్లకు సంబంధించి మూవీ ప్రేక్షకుల నుంచి నెగిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. బెనిఫిట్ షో టికెట్‌నే రూ.1250గా పెట్టిన చిత్రబృందం విడుదలైన తర్వాత టికెట్ రేట్లను సింగిల్ స్క్రీన్‌లో రూ.350గా.. మల్టీప్లెక్స్‌లో రూ.550గా పెట్టింది. దీంతో సాధారణ ప్రేక్షకులు ఈ సినిమాకు చాలా దూరమయ్యారు. ముఖ్యంగా ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సినిమాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో రూ.1380 అవ్వనుండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.2120లు కానుంది. సోషల్ మీడియాలో అయితే టికెట్ ధరలపై సెటైర్లు , ట్రోలింగ్ ఓ రేంజ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో పుష్ప నిర్మాతలు దిగొచ్చారు. సోమవారం నుంచి ఈ సినిమా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇక తగ్గిన ధరల బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.200 ఉండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.350గా ఉంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. ఇప్పటి వరకు టికెట్ ధరలు చూసి భయపడ్డ ప్రేక్షకులు ఇకపై థియేటర్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.





## ఆ పాత్ర చేయడం ఎంతో అదృష్టం

బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' నితీశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి భారీ బడ్జెట్‌తో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అపడేట్‌ను రణ్‌బీర్ పంచుకున్నారు. "రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా ఈ చిత్రం విడుదల కానుంది. పార్ట్1లో నా భాగం షూటింగ్ పూర్తి చేశాను. త్వరలోనే పార్ట్2 చిత్రీకరణ కూడా మొదలవుతుంది. ఇలాంటి పాత్రలో నటించడం నాకు కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైంది. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సినిమా 'రామాయణ" అని అన్నారు. ఇటీవలే ఈ సినిమా గురించి నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీలను తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. 2026 దీపావళికి మొదటి పార్ట్, 2027లో రెండో పార్ట్ విడుదల కానుంది. ఈ చిత్రం గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఫొటోలు షేర్ అవుతూనే ఉన్నాయి. సైలెంట్‌గా చిత్రీకరణను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో తన పాత్ర కోసం రణ్‌బీర్ శిక్షణ తీసుకున్నారు. డైట్ ఫాలో అవుతున్నట్లు తెలిపారు. ఈ సినిమా పూర్తయ్యే వరకే మద్యం మామానేసినట్లు చెప్పారు. ఇక సీత పాత్రలో నటించడం తన అదృష్టమని సాయిపల్లవి చెప్పారు. ఇక ఇందులో రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు సమాచారం.







# అలాంటి ప్రేమ మరొకటి లేదు

### వైరల్‌గా సమంత పోస్ట్

స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్టలు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.

# ట్రిపుల్ ఆర్‌పై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి నేటికి 6 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. చిత్రయూనిట్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించింది. ప్రపంచం మొత్తం ఈ సినిమా కీర్తిని చూసింది. ఇప్పుడు లోతులను చూస్తారు అంటూ పేరిటా డాక్యుమెంటరీ చిత్రంను అనౌన్స్ చేసింది. ఇక ఈ డాక్యును డిసెంబర్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ మూవీ డాక్యుమెంటరీ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.









# ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రిలీజ్

యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com